# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలు



- పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 4 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండలంలోని వెంకటాపూర్ ఎంపిడిఓ ఆఫీస్ సమీపన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ స్థలంలో బుధవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.నిర్వహణలో భాగంగా గత 4 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నటు వంటి జయంతి ఉత్సవ నిధులను,పూజారు లకు,కరోబారి లకు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మా నాన్న స్వర్గీయ పట్లోళ్ల కిష్టరెడ్డి, ఉన్నపటి నుంచి కూడా గిరిజన సోదరులకు మా కుటుంబనికి విడదీ యలేని బంధం ఉందని, గతం లో మా నాన్న గారి వెనకాల ఉండి మా నాన్నకు 4 సార్లు గెలి పించారని, మొన్న జరిగిన నా ఎన్నికల్లో కూడా నన్ను ఆదరించి నన్ను నమ్మి ఓట్లు వేసి గేలిపించినందుకు మీ నమ్మకాన్ని వృదకనివ్వ కుండా ప్రతి తండా ని అభివృద్ధి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అలాగే మీ అందరి కోరిక మేరకు శ్రీ రామరావు మహారాజ్ ట్రస్ట్ భవనానికి కూడా 2 కోట్ల రూపాయల నిధులు అవసరమని ముఖ్యమంత్రి ని అడగగానే వారు కూడా సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తండాలోని పేద ప్రజల కోసం ఒక మినీ ఫంక్షన్ హాల్ నీ కూడా నిర్మిస్తామని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి కార్యక్రమా లను ఏవి పట్టించుకోకుండా కేవలం వారి ఆస్తులను పెంచుకోవడంమే భూములను కబ్జా చేయడంలోనే నిమగ్నమై పాలించారు. తప్ప తాండాలకు గాని గ్రామాలకు గాని ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, దేవదాస్ మహారాజ్, గిరిజన నాయకులు,తండా లోని నాయక్, కరోబారి,పూజారి తండ పెద్దలు,గిరిజన సంఘాల నాయకులు, బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.-

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 4 (సిరి న్యూస్) :** కల్హేర్ మండల పరిధిలోని పొమ్య నాయక్ తండ, కల్హేర్ మండల గ్రామంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవాడి కోసం ఆలోచించే పార్టీ అని పిల్ల కాడ ఉన్న ప్రతి కుటుం బానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే ప్రతి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపాలని గ్రామలలో మరియు పట్టణలలో ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. గతం లో మా నాన్న గారు స్వర్గీయ శ్రీ పి.కిష్టారెడ్డి ఎమ్మెల్యే మరియు సురేష్ కుమార్ శేట్కర్ ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే తండలలో గానీ గ్రామాలలో గాని ఇండ్లు వచ్చాయని ఇప్పుడు నేను ఎమ్మెల్యే గా మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే పేద ప్రజలకు ఇండ్లను ఇస్తున్నాం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ తుకారాం, వీర్ శెట్టి, పోచయ్య మండల అధ్యక్షులు,దే వదాస్,రమేష్, రావీర్, కేసి గౌండ, మాచెందర్, కృష్ణ,రాజు నాయక్,తండ వసూలు,గ్రామ ముక్య నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లోకెల్లా అవయవదానం గొప్పది

- పార్థసారథి అవయవదానం
- సెల్యూట్ చేసిన ఆస్పత్రి యాజమాన్యం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 4 (సిరి న్యూస్) :** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది అంటారు. అలాగే సాటి మనిషి ప్రాణాలను బతికించే అవయవ దానం కూడా అంతకంటే గొప్పది. గత రెండు రోజుల క్రితం జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన పార్థసారథి ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామం, సంగారెడ్డి జిల్లాకు చెందిన పార్థసారథి అవ యవాలైన కళ్ళు, గుండె, కిడ్నీలు దానం చేయడం గర్వించదగ్గ విషయం, తాము చనిపోతూ మరికొందరి ప్రాణాలు నిలపడం. ఇంతకంటే గొప్ప మానవతావాది ఇంకెవ్వరు ఉండరు. బుధవారం సూరారం లోని మ ల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్లో పార్థసారథి కుటుంబ సభ్యులు అవయ వదానం చేశారు. గొప్ప నిర్ణయం పట్ల ఆసుపత్రి యాజమాన్యం కుటుంబ సభ్యులను అభినందించింది. ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది ఆయన పార్థివదేహానికి సెల్యూట్ చేశారు.

# భూ భూారతితో సమస్యలకు చెక్



**సిద్దిపేట, సిరి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందు తాయని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. బుధవారం కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన అర్ ఓ అర్ - భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగు తాయని వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రజలకు భూభారతి చట్టం అవ గాహన కల్పించడం జరుగుతుందని మీ గ్రామాల్లో నిర్వహించిన తేదీన రెవెన్యూ సదస్సులు పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు తెలిపి వారి సూచనల మేరకు అర్జీ అందించా లని తెలిపారు. కలెక్టర్ స్వయంగా భూస్వా ములకు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మర్పడగా నుండి గ్రామా నికి వచ్చే బీటీ రోడ్ రిపేరు చేయవలసిందిగా, అలాగే జిల్లాలోని పలు రిజర్వాయర్ నుండి ఖమ్మంపల్లి చెరు వులోకి నీటిని నింపడానికి తగు చర్యలు తీసు కోవాల్సిందిగా గ్రామ ప్రజలు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందిస్తూ బీటీ రోడ్డు నిర్మాణం పంచాయతీరాజ్ ఈఈ తో మాట్లాడి పరిష్కరిస్తానని చెరువులు నీటినింపే ప్రక్రియ గురించి నీటిపారుదల శాఖలో అధికారులకు మాట్లాడి చర్యలు తీసు కుంటారని హామీ ఇచ్చారు.

## అరుణాచలగిరి ప్రదక్షణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**నారాయణఖేడ్, జూన్ 4 (సిరి న్యూస్) :** డిపో మేనేజర్ మల్లేషయ్య నారాయ ణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణ పరిధిలో భక్తులకు. ఈ నెల 11వ తారీకు పౌర్ణమి ఉన్నందున. ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో బుధవారం ప్రెస్ మీట్ తో డిఎం మాట్లాడుతూ ఈనెల 9.వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు భక్తుల సౌకర్యార్థం అరుణాచలానికి బస్సు బయలుదేరుతుంది. 10వ తారీఖున ఉదయం కాణిపాకం. సాయంత్రం గోల్డెన్ టెంపుల్ అక్కడి నుండి దర్శనార్థం అరుణాచలం. బయలుదేరి 11 తారీకు ఉదయం పౌర్ణమి ఉన్నందున అరుణాచల గిరి ప్రదక్షణ. అనంతరం. 12వ తారీకు ఉదయం జోగులాంబ తల్లి అమ్మవారి శక్తి పీఠం దర్శించుకొని అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు నారాయణఖేడ్ చేరుకోవడం జరుగుతుంది ఈ నాలుగు యాత్రలు పుణ్యక్షేత్రాలు దర్శించుకొని నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత ప్రజల కోరిక మేరకు బస్సులు తింపడం జరుగుతుందని డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు రాను ఫోన్ చార్జీలు కేవలం 4500 మాత్రమే టికెట్ బుక్ చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959223170.. లేదా 9441071134.. 9676667703... 9063417294... సంప్రదించి తొందరగా టికెట్లు బుక్ చేసుకోగలరు డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు.